# రోడ్డు సాక్షిగా.. మృత్యుఘోష

- చిక్బళ్లాపూర్లో ఘోర ప్రమాదం
- 13 మంది దుర్మరణం
- వీరిలో ముగ్గురు మహిళలు,, ఓచిన్నారి
- ట్యాంకర్ను సుమో ఢీ
- మృతులందరూ ఆంధ్రా వలస జీవులే




చిక్బళ్లాపూర్: కర్ణాటకలోని చిక్బళ్లాపూర్ లో గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 13 మంది దుర్మరణ చెందారు. విగత జీవులందరూ శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలంలోని సమీప గ్రామాలకు చెందిన వలస కూలీలుగా గుర్తించారు. దసరా పండుగకు సొంతూళ్లకు వచ్చి .. తిరిగి బెంగళూరు బయలుదేరిన వీరిని మృత్యువు కాటేసింది. మృతుల్లో ముగ్గురు మహిళలు, ఒక బాలుడు ఉన్నారు. కాగ వీరిలో సాప్టవేర్ ఉద్యోగులూ ఉన్నారని పోలీసులు చెబుతున్నారు.

# జంపింగ్స్ కలవరం

## అన్ని పార్టీల్లోనూ ఇదే తలనొప్పి

- గంట గంటకూ మారుతున్న తెలంగాణ రాజకీయాలు
- దూరమైన ఉద్యమకారులు మళ్ళీ సొంతింటికి
- కాంగ్రెస్ గూటికి మళ్ళీ కోమటిరెడ్డి రాజగోపాల్
- బీజేపీకి వరుస షాక్‌లు
- కాంగ్రెస్‌లోకి భారీగా వలసలు



హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో: అసెంబ్లీ ఎన్నికలకు అతి తక్కువ సమయం ఉండడంతో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారిపోతున్నాయి. నేతల జంపింగ్‌లు అన్ని పార్టీ లను ఇబ్బంది పెడుతున్నాయి. ఈ రాత్రి ఇక్కడున్న నాయకులు తెల్లవారే సరికి అదే పార్టీలో ఉంటారన్న గ్యారెంటీ లేకుండా పోయిన పరిస్థితి నెలకొని ఉంది. ఆ పార్టీ నుంచి ఈ పార్టీకి.. ఇక్కడి నుంచి మరో చోటుకి వెళుతుండడం చిరాకు పుట్టిస్తున్నాయి. ఇప్పటికే అధికార బీఆర్ఎస్ నుంచి పలువురు సిట్టింగ్‌లు, మాజీలు, ముఖ్యనేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా.. మరోవైపు బీజేపీ నుంచి కూడా పెద్ద ఎత్తున నేతలు హస్తం వైపు అడుగులేస్తు న్నారు. తాజాగా.. మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. కమలం పార్టీకి బై బై చెప్పేసిన ఆయన.. కాంగ్రెస్ గూటికి చేరబోతున్నారు. బీఆర్ఎస్ అధి నేత, సీఎం కేసీఆర్ దమ్ముంటే తనపై మును గోడులో పోటీ చేయాలని లేదంటే తానే గజ్వేల్‌లో పోటీ చేసి ఓడిస్తానని సవాల్ విసిరారు. వంద మంది ఎమ్మెల్యే లను తీసుకొచ్చి దుర్మార్గంగా మునుగోడు బైఎలక్షన్ లో తనను బీఆర్ఎస్ ఓడించిందని.. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా జరిగిందన్నారు.

### బీఆర్ఎస్‌ని గద్దె దించడమే లక్ష్యంగా..

అధికార బీఆర్ఎస్‌ను గద్దె దించడమే తన లక్ష్యమని.. అందుకే కాంగ్రెస్‌లోకి మరలా వచ్చినట్లు రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక్కడి వరకూ అంతా బాగానే ఉంది కానీ.. సోదరుడి చేరికపై మీడియాతో మాట్లా డిన ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సడన్ ట్విస్ట్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలోకి ఎవరు వచ్చినా స్వాగతిస్తామని, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేరికపై కాంగ్రెస్ అధిష్టానానిదే నిర్ణయమని, తనతో ఎటువంటి చర్చ జరపలేదన్నారు. ఏఐసీసీ నిర్ణయమే ఫైనల్. ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేయాల నేది హైకమాండ్ నిర్ణయిస్తుందని, టికెట్లపై హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, తన సోదరుడే కాదు.. చాలా మంది కాంగ్రెస్‌లో చేరుతున్నారని, కర్ణాటకలో హామీ ఇచ్చిన పథకాలు అమలు చేసినట్లుగా తెలంగాణాలో కూడా అమలు చేసి తీరుతామన్నారు.

### భారాస వైపు ఉద్యమకారులు

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఆ తర్వాత వివిధ పార్టీల్లో చేరిన ఉద్యమకారులంతా ఒక్కరొక్కరుగా బీఆర్ఎస్ పంచన చేరుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన జిట్టా బాలకృష్ణా రెడ్డి, చెరుకు సుధాకర్ సొంత గూటికి చేరుకోగా తాజాగా బుధవారం పెద్దపల్లికి చెందిన ఉద్యమ కారులు మంత్రి కేటీ రామారావు సమక్షంలో అధికార పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేప ట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగా లన్నా, ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో ఆచరణలోకి రావాలన్నా గులాబీ రెండు జెండాను ఆశీర్వదించాలని కేటీఆర్ కోరారు. మొత్తం మీద ఎన్నికలు సమీపిస్తుండడంతో జంపిం గ్‌లు యథేచ్ఛగా సాగుతుండడం అన్ని పార్టీలను కలవరపెడుతున్నాయి.

# ఎవరైతే బెటర్?



- గెలుపు గుర్రాల కోసం టీడీపీ, జనసేన యత్నాలు
- తెలుగుదేశం, జనసేన పార్టీల వేర్వేరు సర్వేలు
- నియోజక వర్గాల్లో బలాబలాల అంచనాల నివేదికలు
- జనసేన పొత్తుతో ఏపీలో మారిన సమీకరణాలు
- మరోవైపు టీడీపీ అధిష్టానం నుంచి ప్రత్యేక సర్వే


అమరావతి, ఆంధ్రప్రభ : రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ పార్టీల నేతలు నియోజక వర్గాల్లో తమ బలాబలాలపై ఒక అంచనాకు వచ్చేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. అన్ని పార్టీలు సర్వేలు నిర్వహి స్తున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ నేతలు కూడా నియోజక వర్గాల్లో తమ పరిస్థితిపై సొంత సర్వేలు నిర్వహిస్తున్నారు. సొంత టీమ్‌లను ఏర్పాటు చేసి అన్ని వర్గాలను కలుస్తూ నియో జక వర్గాల్లో తమ బలంపై ఒక అంచనాకు వచ్చేందుకు కార్యా చరణను సిద్ధం చేశారు. పార్టీ కార్యక్రమాల నిర్వాహణ నుంచి నేతల పనితీరు పై ప్రజాభిప్రాయం సేకరిస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రజలను కలుస్తున్న సర్వే టీమ్‌లు ఆయా నేతల పరిసితిని క్షుణ్ణంగా తెలుసుకుంటూ రిపోర్ట్‌లు అందజేస్తు న్నారు. ప్రధానంగా టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్, భవిష్యత్‌కు గ్యారెంటీ పథకాలపై జనం నాడిని తెలుసుకుంటున్నారు. ఇదే సమయంలో అధికార పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు వాటితో లబ్ధిదారుల సంతృప్తి తదితర అంశాలను బేరీజు వేసు కుంటున్నారు. ప్రతినేత నియోజకవర్గ ఇంఛార్జ్ టికెట్లను ఆశిస్తు న్న పరిసితి కనిపిస్తోంది. దీంతో లక్షలు ఖర్చు చేసి మరీ సొంత సర్వే టీమ్‌లను ఏర్పాటు చేసుకుని నియోజకవర్గంలో పరిసితు లను తెలుసుకుంటున్నారు. ఇంకోవైపు తెలుగుదేశం పార్టీ అధిష్టానం కూడా వరుస సర్వేలు నిర్వహిస్తోంది. ఇంకోవైపు టీడీపీకి చెందిన షో టైమ్ కూడా జనంలోకి వెళ్తూ వారి నాడిని పసిగట్టే ప్రయత్నం చేస్తోంది. అధిష్టానానికి ఎప్పటికప్పుడు నియోజక వర్గాల్లో పరిస్థితిని తెలియజేస్తూ అక్కడ తీసుకోవా ల్సిన జాగ్రత్తలు, మార్పులు, చేర్పులను నివేదిస్తోంది.

### నియోజకవర్గ ఇంఛార్జ్ పనితీరు పరిశీలన..


అలాగే నియోజకవర్గ ఇంఛార్జ్ పని తీరును కూడా క్షుణ్ణంగా తెలుసు కుంటూ అధిష్టానానికి రహస్య నివేదికలు ఇస్తోంది. నేతల పనితీరు సరిగా లేని పక్షంలో ఆయా ప్రాంతాల్లో కొన్ని మార్పు లను సైతం షో టైమ్ టీమ్ సూచిస్తున్న పరిస్థితి ఉంది. పార్టీ కార్యక్రమాల నిర్వాహణ నుంచి కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నేతల అభిప్రాయ సేకరణ కూడా చేస్తూ రహస్య నివేదికలు తయారు చేస్తోంది. ఒకవైపు టీడీపీ అధినాయకత్వం చేయిస్తు న్న సర్వేలు కొనసాగుతుండగా మరోవైపు నేతల సొంత సర్వేలు జోరుగా సాగుతున్నాయి. ఈ రెండు సర్వేల్లో అనేక అంశాలు స్పష్టమవుతున్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా అధినాయకత్వం కార్యాచరణను మొదలు పెట్టింది. ఇక ఇదే సమయంలో ఊరు, పేరు లేని కొన్ని సంస్థలు, చిన్న చిన్న యూ ట్యూబ్ ఛానళ్లు సర్వేల పేరిట కొంత గందర గోళాన్ని సృష్టిస్తున్నాయి. డబ్బు చెల్లించేవారికి అను కూలంగా ఈ సర్వే ఫలితాలను వెల్లడిస్తూ అయోమయానికి గురి చేస్తున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది.

### సర్వేల్లో మహిళలకు ప్రాధాన్యత..

ఇదిలా ఉంటే టీడీపీ అధినాయకత్వం నుంచి నేతల వరకు చేస్తున్న సర్వేల్లో మహిళలకు అగ్ర ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రధానంగా పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టో అంశాలపై జనం నాడి తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇంకోవైపు అభివృద్ధి, యువతలో ఉన్న అభిప్రాయాలను స్పష్టంగా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సమయంలో నియోజకవ ర్గాల్లో పరిస్థితుల్లో కొన్ని మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా జన సేనతో పొత్తుపై అధికారిక ప్రకటన వెలువడ టం, చంద్రబాబు అరెస్ట్ పరిణామాలు తెలుగుదేశం శ్రేణుల్లో కొత్త జోష్‌ను నింపుతున్నాయి. ఒకవైపు సానుభూతితో పాటు మరోవైపు జనసేన పొత్తు కలిసి వస్తుందన్న ధృఢ అభిప్రాయం లో కేడర్, నేతలు ఉన్నారు. ఇదే సమయంలో పార్లమెంట్ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులు కూడా తమవంతు ప్రయత్నాల ను మొదలు పెట్టారు. ఇప్పటివరకు అధికారికంగా టీడీపీ తరపున ఎవరికి టికెట్ లు ఇవ్వక పోయినా రోజురోజుకీ అశావ హుల సంఖ్య మాత్రం భారీగా పెరుగుతోంది. వీరిలో కొందరు సొంత సర్వేలు చేసి ఆ నివేదికల ద్వారా అధిష్టానం దృష్టిలో పడేందుకు తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు.



- బాబు మోహన్‌కు మొదటి జాబితాలో దక్కని చాన్స్
- తీవ్రంగా ప్రయత్నిస్తున్న బాబు మోహన్ తనయుడు ఉదయ్ బాబు
- టికెట్ తనకే వస్తుందంటున్న మాజీ జెడ్పీ చైర్మన్ బాలయ్య
- అందోల్ బీజేపీలో కొనసాగుతున్న వర్గ పోరు
- ఎటు తేల్చని బీజేపీ అధిష్టానం
- అయోమయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు



# టికెట్ రేసులోనే.. ఫైటింగ్

## అందోల్ బీజేపీలో త్రిముఖ పోటీ

ఉమ్మడి మెదక్ బ్యూరో, (ఆంధ్రప్రభ): బీఆర్ఎస్ పార్టీలో చేరి.. అందోలు ఎమ్మెల్యేగా 1998లో జరిగిన ఉప ఎన్నికల్లో గెలుపొంది, 1999 సాధారణ ఎన్నికల్లో తిరిగి రెండోసారి టీడీపీ పార్టీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికై నియోజకవర్గంలో పట్టు సాధించారు. 2004, 2009 ఎన్నికల్లో మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహా చేతిలో బాబూమోహన్ ఓడిపోయారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో బాబూమోహన్ బీఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ను నిరాకరించడంతో బీజేపీ పార్టీలో చేరి ఆ పార్టీ తరపున ఆ పోటీ చేసి ఓడిపోయారు.

### బీజేపీ తొలి జాబితాలో దక్కని చోటు..

ప్రస్తుతం 2023 ఎన్నికల్లో బీజేపీ 52 అభ్యర్థులతో ప్రకటించిన జాబితాలో బాబూమోహన్ పేరు లేదు. ఆయన కుమారుడు ఉదయ్ బాబూమోహన్ పేరును పార్టీ అధిష్టానం పరిశీలిస్తున్నందని, అందుకే మొదటి జాబితాలో అవకాశం దలేదని పార్టీ వర్గాలు అంటున్నాయి. ఉదయ్బాబూ మోహన్ పేరును బీజేపీ తరపున కేటాయిస్తున్నట్లు ప్రముఖ టీవీల్లో ప్రచారం కావడంతో నియోజకవర్గంలో చర్చించుకుంటున్నారు. రెండు మాసాల క్రితం పార్టీ సీనియర్ నాయకుడు జితేందర్‌రెడ్డి అందోలు టికెట్‌ని ఉదయబాబుకు ఇద్దామని అన్నట్లు ప్రచారం జరుగుతోంది. అప్పటి నుంచి ఉదయాబ్బాబును నియోజకవర్గానికి దూరంగా ఉంచేందుకు బాబూమోహన్ ప్రయత్నిస్తున్నట్లు నాయకులు చెబుతున్నారు.
కాగా, అందోలు బీజేపీ టికెట్‌ను మాజీ జెడ్పీ చైర్మన్ బాలయ్య కూడా ఆశిస్తున్నారు. దీంతో అందోలు టికెట్ తనకే కేటాయించాలని పార్టీ అధిష్టానవర్గంపై బాబూ మోహన్ ఒత్తిడి తెస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ టికెట్ పై తండ్రీకొడుకుల మధ్యే పంచాయితీ ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. అంతేకుండా బాలయ్య కూడా టికెట్ తనకే కన్‌ఫాం అయ్యిందని ప్రచారం చేసుకుంటున్నారు.



# అమెరికాలో ఊచకోత

- ఉన్మాది ఘాతుకం
- పిట్టల్లా జనం కాల్చివేత
- 22 మంది మృతి..
- 60 మంది ఆసుపత్రిపాలు

అమెరికాలో ఓ ఉన్మాది చెలరేగిపోయాడు. కాల్పులకు తెగబడ్డాడు. కనిపించినోళ్లను కనిపించినట్టు .. తుపాకీతో కాల్చాడు. 22 మంది అమాయక జనం పిట్టల్లా రాలిపోయారు. 60 మంది తీవ్రగాయాలతో తల్లడిల్లుతున్నారు. తలుపులు వేసుకుని.. ఇళ్లల్లోనే ఉండాలని అధికారులను పౌరులను హెచ్చరించారు.. అమెరికాలోని మైనేలోని లెవిస్టన్ లో ఈ ఘాతుకం చోటు చేసుకుంది.



టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుతో మనోవేధనకు గురై, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మృతిచెందిన మోడం వెంకటరమణ కుటుంబ సభ్యులను 'నిజం గెలవాలి' పర్యటనలో భాగంగా నారా భువనేశ్వరి గురువారం పరామర్శించారు.. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.. టీడీపీ తరుపున ఆ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు.